మాస్టర్ ట్రైనర్లను అభినందించిన కలెక్టర్

ఎన్నికల మాస్టర్ ట్రైనర్లను అభినందిస్తున్న ప్రావీణ్య

జహీరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త: పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించిన మాస్టర్ ట్రైనర్‌లు తులసీరామ్ రాథోడ్, మాధవరెడ్డి, బస్వయ్య, శంకరయ్య, రవీందర్ యాదవ్, సంగమేశ్వర్, రాజముల్లు, శ్రీకాంత్‌జోషి, భూమయ్య, మహేష్‌లను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రత్యేకంగా అభినందించారు. పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ఆర్‌ఓ, ఎఆర్‌ఓ, పిఓ, ఓపిఓ లకు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ సీఈఓ తదితరలు పాల్గొన్నారు.

కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు ఆపాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 19, ప్రభాతవార్త: అక్రమంగా గ్రామాలలో నడుస్తున్న మద్యం బెల్టుషాపులపై చర్యలు తీసుకోకుండా, ఇటీవల కాలంలో కల్లు దుకాణాలపై శాంపిళ్ల పేరుతో విచ్చలవిడిగా దాడులు చేస్తూ కల్లుగీత కార్మికులను అధికారులు భయాందోళనకు గురిచేస్తున్నారని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం సంగారెడ్డిలోని సుందరయ్య భవనంలో కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం ఆశన్న గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. వెంటనే దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్ని గీత కార్మికులకు గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నగౌడ్, ఉపాధ్యక్షుడు అంజాగౌడ్, కమిటీ సభ్యులు కృష్ణగౌడ్, రామాగౌడ్, నరసింహగౌడ్, భూమాగౌడ్, యాదగౌడ్, ఎల్లేశంగౌడ్, యాదగౌడ్, సత్యనారాయణగౌడ్ మల్లేశంగౌడ్, వెంకటేష్‌గౌడ్, ఎల్లేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డిని, సర్పంచ్‌లను సన్మానించిన తూంకుంట నర్సా రెడ్డి

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా పెద్దిరెడ్డి అశోక్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబరు 19 (ప్రభాతవార్త): ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని సర్పంచ్‌ల ఫోరం గజ్వేల్ మండల అధ్యక్షుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పెద్ది రెడ్డి అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్‌లోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గజ్వేల్ మండల సర్పంచ్‌ల సమావేశంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా పిడిచెడ్ గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి అశోక్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా కొమటిబండ గ్రామ సర్పంచ్ తూం అమరేందర్‌పటేల్‌ను ఎన్నుకున్నారు. అనంతరం అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూస్తానన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి సహకారంతో పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాన న్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షునిగా పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అమరేందర్‌పటేల్‌ను శాలువాతో సన్మానించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచ్‌లను నర్సా రెడ్డి సన్మానించారు.

త్వరలో కొత్త సర్పంచులను సిఎంవద్దకు తీసుకెళ్తా

-మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాలు దక్కించుకొని కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా అశోక్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్ను కున్న కార్యక్రమంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువద్దామని స్పష్టం చేశారు. నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దకు తీసుకెళ్తా మని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సుకేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ మైనార్టీ అధ్యక్షుడు సమీర్, జహీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, వెంకటిగౌడ్, భాస్కర్, జంగం రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

దాడులకు పాల్పడుతున్న ప్రత్యర్థులు

ఆరెగూడెంలో నూతన సర్పంచ్ ఆవేదన

వెల్దుర్తి, డిసెంబరు 19, ప్రభాతవార్త:

రక్షణ కల్పించాలని కోరుతున్న నూతన సర్పంచ్ చైతన్యరెడ్డి తదితరులు

మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో గెలుపొందిన టిఆర్ఎస్ అభ్యర్థి బలపరిచిన సర్పంచ్ చైతన్య రెడ్డి అనుచరులపై కాంగ్రెస్‌కు చెందినవారు దాడులకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులపై గత ఎన్నికల్లో ఓటమి పాలైన వ్యక్తి అనుచరులే దాడులకు చేస్తున్నారని సర్పంచ్ చైతన్యరెడ్డి ఆరోపించారు. గ్రామంలో అంగన్‌వాడీ గ్రామపంచాయతీ కార్మికులను బెదిరిస్తూ దాడులకు పాల్పడుతున్నారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని, తమకు ప్రాణహానీ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తమకు రక్షణ కల్పించాలని సర్పంచ్ చైతన్యరెడ్డి ఫిర్యాదు చేశారు.

ఎన్నికై.... మొక్కు చెల్లించి...

పావన్నపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త : గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నికైన అభ్యర్థి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ఎన్ని కల ముందు మొక్కుకున్న మొక్కును చెల్లించుకునేందుకు 28 మైళ్ల పాదయాత్రగా తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కను చెల్లించుకున్నారు. శుక్రవారం కౌడిపల్లి మండలం చిలిప్‌చెడ్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా గెలపొందితే పాదయాత్రగా తరలివచ్చి మొక్కు చెల్లిస్తామని మొక్కిన మొక్కు తీర్చడానికి నూతన ఎన్నికైన సర్పంచ్ జూల అనిల్‌కుమార్ మొక్కు చెల్లించుకున్నారు. కౌడిపల్లి మండల చిలిపిచెడ్ గ్రామానికి నూతన సర్పంచ్(బిఆర్ఎస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థి) గా గెలపొందిన జూల అనిల్, ఉప సర్పంచ్ కొర్పల శ్రీరామ్, ముఖ్య కార్యకర్తలతో కలిసి చిలిపిచెడు నుండి ఏడుపాయల క్షేత్రానికి 28 కిలో మీటర్లు పాదయాత్ర చేసి శుక్రవారం అమ్మవారికి మొక్కులు చెల్లించుకు న్నారు... ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికలలో గెలు పొందగానే అమ్మవారి క్షేత్రానికి పాదయాత్రగా వచ్చి మొక్కు చెల్లించుకుం టానని మొక్కుకున్నట్లు వారు తెలిపారు... అమ్మవారి సన్నిదనానికి పాదయాత్రగా రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు... వీరి వెంట 65 మంది ముఖ్య నాయకులు పాదయాత్ర చేశారు.

నర్సాపూర్ మండల ఉప సర్పంచులు వీరే...

నర్సాపూర్, డిసెంబరు 19, ప్రభాతవార్త: ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్‌ల జాబితాను అధికారులు వెల్లడించారు మండల పరిధిలోని అచ్చంపేట గ్రామ పంచా యతీకి ఉప సర్పంచ్‌గా నవీన్ ఎన్నికకాగా ఆద్మాపూర్ ఉపసర్పంచ్‌గా రమ, ఆహ్మద్‌నగర్ ఉపసర్పంచ్‌గా యాదగిరి, ఆవంచ క్రిష్టయ్య, బ్రాహ్మణపల్లి యాదయ్య, చిన్నచింతకుంట పెంటయ్య, చిప్పల్‌తుర్తి కిష్టా గౌడ్, గొల్లపల్లి శేఖర్, గూడెంగడ్డ సుగుణ, ఇబ్రహీంబాద్ బాలయ్య, లింగాపూర్ రవి, జక్కపల్లి శ్రీనివాస్‌గౌడ్, కాగజ్‌మద్దూర్ భాస్కర్, కాజీ పేట యాదమ్మ, మాదాపూర్ సంతోష, మంతూర్ కుమార్‌గౌడ్, మహ మ్మదాబాద్ సాలి, మూసాపేట్ కిష్టగౌడ్, నాగులపల్లి కవిత, నారాయణ పూర్ రవి, నత్నాయపల్లి ఎల్లయ్య, పెద్ద చింతకుంట అంజయ్య, పిల్లి గుండ్ల తండా శారద, రామచంద్రపూర్ వినోద్, రంజ్యతాండా సురేంద్ర, రెడ్డిపల్లి ఇందిరా, రుస్తుంపేట్ వీరేశం, సీతారాంపూర్ అనిల్, తిరుమలా పూర్ ఓంకార్, తుజాల్పూర్ శ్రీనివాస్, ఎల్లాపూర్ నర్సాగౌడులు ఉప సర్పంచులుగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు.

స్థానిక సంగ్రామంలో..పైసలు పాయె.. పదవీ రాకపాయె..!

*** ఓటమి బాధ.. అప్పుల భయం..!! * ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లోని గ్రామ రాజకీయాల గాధ..**

టేక్మాల్, డిసెంబరు 19 ప్రభాతవార్త: రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరన్నది నగ్నసత్యం. అలాగే గెలుపు ఓటములు సహజమే. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్ని కల్లో పోటీ చేసి పరాజయం పాలైన అభ్యర్థులపై ఓ కథనం. రాజకీయాల్లో గెలవాలనే తాపత్రయంతో చాలా మంది భూముల్ని తాకట్టు పెట్టారు. రూ. లక్ష ల్లో అప్పులు తెచ్చి ఎన్నికల్లో పోటాపోటీగా ప్రచారం చేసి ఓటర్లకు డబ్బులు పంచారని అంటున్నారు. తీరా ఫలితాలు ఆశాజనకంగా లేకపోవడంతో డబ్బులు పోయె... ఓట్లు రాకపాయె... అని తలలు పట్టుకుం టున్నారు. ఇప్పుడు తాకట్టు పెట్టిన భూమిని ఎలా విడిపించాలా అని ఆందోళన చెందుతున్నారు. టేక్మాల్ మండలంలో కొంతమంది ఎన్నికల బరిలో సర్పంచ్ గా నిలిచిన అభ్యర్థులు భూమిని తాకట్టు పెట్టి రూ. 15 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు తీసుకొచ్చి నట్లు సమాచారం. చిన్న గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు పెడితేగానీ గెలవరని అంటున్నారు. గ్రామాల్లో పోటీ చేసిన అభ్యర్థులు అర ఎకరా నుంచి రెండు ఎకరాల వరకు తాకట్టు పెట్టి లక్షల వరకు డబ్బులు తీసుకున్నారని చెబుతున్నారు. మండలంలో అభ్యర్థులు భూములను తాకట్టుపెట్టి డబ్బులు తీసుకొచ్చినట్లు అనుకుంటు న్నారు. లక్షల రూపాయలు చేతులుమారగా మద్యం ఏరులై పారింది. డబ్బంతా ఓటర్ల దగ్గరికి చేరగా ఓడిపోయినవారికి అప్పులు మిగిలాయన్న ఆందోళన ఎక్కువైంది. ఎన్నికల్లో అభ్యర్థులు ఒక వైపు ఓటమి బాధతో మరోవైపు అప్పుల బాధతో ఉన్నారు. ఆయా గ్రామాల్లో అభ్యర్థులను అన్నా నువ్వే గెలుస్తున్నావ్ ఖర్చుకు వెనకాడకు అంటూ అనుచరులు, గ్రామం లోని చోటమోట నాయకులు అనడంతో ఇది నమ్మిన అభ్యర్థులు గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్థోమతకు మించి స్థిరాస్తులను తాకట్టు పెట్టి లక్షల్లో అప్పులు చేశారు. తీరా ఎన్నికల ఫలితాలు బెడిసి కొట్టడంతో ఇప్పుడు అభ్యర్థులకు పద్మవ్యూహంలో చిక్కుకున్న పరిస్థితి నెలకొంది. ఒకవైపు ఓటమి వెక్కిరిస్తుండగా మరోవైపు అప్పులు భయపెట్టిస్తు న్నాయి. ఓటమి పాలైన సర్పంచ్ అభ్యర్థులు తెచ్చిన అప్పులకు వడ్డీని ఎలా కట్టాలి? అసలు అప్పు తీర్చేది ఎన్నడో అని తలలు పట్టుకుంటున్నారు. అభ్యర్థు లతో పాటు ఓటమి పాలైన కుటుంబాలను తీవ్ర వేదనకు గురిచేస్తుండడం గమనార్హం. రూ. లక్షల్లో అప్పులు చేసిన అభ్యర్థులు ఓటమిని జీర్ణించుకోలేక పోతున్నారు. ఎన్నికల ముందు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాటతప్పే నాయకులనే చూశాం.. కానీ ప్రస్తుతం నాయకులను మించి ఓటర్లు తయారయ్యారనే ఆసక్తికరమైన చర్చ గ్రామా ల్లో జోరుగా సాగుతోంది. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమేన్న వాస్తవాన్ని గుర్తించి ముం దుకు సాగాలి అని రాజకీయ మేధవులు అభ్యర్థులకు చెబుతున్నారు.

ప్రజా వైద్యాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

*** బస్తీ దవాఖానాల్లో వైద్యులను ఏర్పాటు చేసి మందులు అందుబాటులో ఉంచాలి * మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

బస్తీ దవాఖానను పరిశీలిస్తున్న హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని బస్తీ దవాఖానల్లో ఆరు నెలలు గా డాక్టర్లు లేకపోవడంతో కుర్చీలు దుమ్ముపట్టి దర్శ నమిస్తున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్దగల బస్తీ దవాఖానను శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. గత ప్రభుత్వం లో సిద్దిపేటలో నాలుగుచోట్ల బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసుకున్నామని ఒక్క కెసిఆర్ నగర్‌లోని బస్తీ దవాఖానలో మినహాయించి మిగతా మూడు బస్తీ దవాఖనాలు కాళ్లకుంటకాలనీ, లింగా రెడ్డిపల్లి, ఆర్‌అండ్‌బి కార్యాలయం సమీపంలో ఉన్న వాటిలో 6 నెలల నుంచి డాక్టర్లు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్లు లేకుండా ప్రజలకు వైద్యం ఎలా అందిస్తారని ప్రశ్నించారు. పేదల కోసం బస్తీ దావా ఖానాలు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సుస్తి దవాఖానాలుగా చేసిందన్నారు. బస్తీ దవాఖానాల్లో మందులు లేవు డాక్టర్లు లేరన్నారు. అటెండర్స్ జీతాలు లేక మూడు నెలలు అవుతుందని స్టాఫ్ నర్స్‌కు నవంబరు నెల జీతం రాలేదన్నారు. ప్రజా వైద్యాన్ని కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా నిర్వీర్యం చేస్తుం దన్నారు. పేద ప్రజలకు అందించే ప్రజా వైద్యం పట్ల నిర్లక్ష్యం వీడి వెంటనే బస్తీ దవాఖానాల్లో వైద్యులను ఏర్పాటు చేసి మందులు అందుబాటులో ఉంచాలన్నారు.

పేద విద్యార్థి చదువుకు రుణం ఇప్పించిన హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: పేద విద్యార్థి వైద్యవిద్య పీజీ ఎంట్రన్స్‌లో సీటు వచ్చినా ట్యూషన్ ఫీజులు ప్రతి ఏటా రూ.7.50 లక్షలు చెల్లించాలని కళాశాల యాజమాన్యం చెప్ప డంతో బ్యాంకు రుణం కోసం వెళ్లగా ఏదైనా ఆస్థిని తనఖా పెడితేనే రుణం మంజూరు చేస్తామని చెప్పారు. ఈ నెల 18న ట్యూషన్ ఫీజు చెల్లించి కాలేజీలో చేరకుంటే పీజీ సీటును తిరస్కరించే పరి స్థితి ఏర్పడింది. వెంటనే ఆ పేద విద్యార్థి మమత తండ్రి కొంక రామచంద్రం హరీష్‌రావు దృష్టికి తీసు కెళ్లాగా క్షణం ఆలస్యం చేయకుండా సిద్దిపేట లోని తన సొంత ఇంటిని బ్యాంకులో తనఖా పెట్టి రూ. 20 లక్షల ఎడ్యుకేషన్‌లోన్ మంజూరు చేయించారు. హాస్టల్ ఫీజు లక్ష అందచేసి ఔదార్యాని చాటుకు న్నారు. తన సొంత ఇంటిని తనఖా పెట్టి బ్యాంకు రుణం ఇప్పించిన హరీష్‌రావు రుణం తీర్చుకోలేమని మమత తండ్రి కొంక రామచంద్రంలు తెలిపారు.

మాచిరెడ్డిపల్లి సర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

జహీరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త: కోహీర్ మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన బిఆర్ఎస్ మద్దతుదారు సతీష్‌రెడ్డిని, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ఎసన మొగుడంపల్లి మండల అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, నాయ కులు సరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

22న విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వీడియో కాన్ఫిడెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 19, ప్రభాతవార్త : ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈ నెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మక రీతిలో చేపట్టనున్న టేబుల్ టాప్(మాక్) ఎక్సర్‌సైజ్ కార్యక్ర మాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డిజిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక, ప్రమాదాలు, వరదలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణ నష్టం, ఆస్తినష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్య లపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ(నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభు త్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్‌ను నిర్వహించాలని ఆదేశించింది. ఈ నేపథ్యం లో శుక్రవారం హైదరాబాద్‌లోని టీజీఐసిసిసి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్‌డిఎంఎ మేనేజర్ సుధీర్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ హసనైన్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేష్ ఇతర ఉన్నతాధికారు లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబం ధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్‌సైజ్ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సిఎస్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికా రులు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలలో అనుకోని ప్రమాదాలు సంభవిస్తే అవ సరమైన సహాయక చర్యలు చేపట్టడానికి పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ వైద్య ఆరోగ్య శాఖ రెవెన్యూ పోలీస్‌యంత్రాంగంతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని భారీ మధ్యతర సూక్ష్మ పరిశ్రమలలో ఆయా పరిశ్రమల స్థాయిలకు అనుగుణంగా భద్రతా ప్రమాణాలు పాటించేందుకు అవసరమైన అన్నిరకాల చర్యలు తీసుకున్నట్లు తెలి పారు. విపత్తులు సంభవించిన సమయంలో సమర్థ వంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం కలెక్టర్ విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్‌సైజ్ కార్యక్రమం ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 22వ తేదీ నాటి మాక్ ఎక్సర్‌సైజ్ సందర్భం గా ఈ తరహా అన్ని చర్యలు ప్రయోగాత్మకంగా చేపట్టేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ విష యంలో అప్రమత్తతను పెంపొందించేందుకు 22న మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలని ఆదేశించిందని అన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమం అయినప్ప టికీ పక్కాగా నిర్వహించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు.

విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్ని మాపక, విద్యుత్, రహదారుల, పోలీస్, రెవెన్యూ, వైద్య, పౌరసరఫరాల తదితర శాఖల అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, ఎస్పీ రఘునందన్‌రావు, జిఏం, డిఐసి తుల్జానాయక్, జిల్లా అగ్నిమాపక శాఖ అధి కారి నాగేశ్వరరావు, డిటిఓ అరుణ, కలెక్టరేట్ విప త్తుల నిర్వహణ విభాగం పర్యవేక్షకుడు లింగ శేఖర్, ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, వైద్యారోగం, పోలీస్, మున్సిపల్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు ఎప్పుడు?

కాంగ్రెస్ కార్యకర్తల్లో అసంతృప్తి..

ఎమ్మెల్యే చొరవ కోసం వేచి చూస్తున్న ఆశావహులు

రామయంపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పదేళ్ల నిరీక్షణ తర్వాత అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు దక్కకపోవడంపట్ల తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీకి నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ఇంకా కొలిక్కి రాకపోవడంతో సీనియర్ నాయకులు, కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి పలుమార్లు ఈ విషయాన్ని తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి ఫలి తం లేకపోవడంపై క్యాడర్ తలలు పట్టుకుంటోంది.

మూడేళ్లుగా ఖాళీగానే మార్కెట్ కమిటీ పీఠం...

రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం పదవీ కాలం జనవరి 21, 2023తో ముగిసింది. 2026 జనవరి నాటికి ఈ పదవులు ఖాళీ అయి మూడు సంవత్సరాలు కావస్తోంది. ఇంతకాలం గడుస్తున్నా, నూతన పాలకవర్గాన్ని నియమించడంలో ఎందుకు జాప్యం జరుగుతుందో అర్థంకాక కార్యకర్తలు సతమత మవుతున్నారు. సకాలం లో కమిటీని భర్తీ చేసి ఉంటే, ఈపాటికి 40 నుంచి 50 మంది కార్యకర్తలకు అవకాశం దక్కి ఉండేదని, ఈ జాప్యం వల్ల సీనియర్లకు తీవ్ర నష్టం జరుగుతోందని వారు వాపోతున్నారు.

సామాజిక సమీకరణాలు ఆశావహుల పోటీ...

రామాయంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని రిజ ర్వేషన్లో భాగంగా ఎస్టీ సామాజికవర్గానికి కేటాయించారు. ఈసారి చైర్మన్‌పదవి చిన్నశంకరంపేట మండలానికి దక్కే అవకాశం ఉంది. ఇక జనరల్ కోటాలో ఉన్న వైస్ చైర్మన్ పదవి కోసం పోటీ తీవ్రంగా ఉంది. రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేశామని, ఈసారి వైస్ చైర్మన్ పదవిని వైశ్యులకు కేటాయించాలని స్థానిక వైశ్య సంఘం నేతలు డిమాండ్ చేస్తున్నారు.

వైస్ చైర్మన్ రేసులో ఎనిశెట్టి అశోక్ గుప్తా...

యువకుడు, ఉత్సాహవంతుడైన వైశ్య సంఘం నేత ఏనిశెట్టి అశోక్ గుప్తా వైస్ చైర్మన్ పదవి కోసం ప్రధానంగా పోటీలో ఉన్నారు. గతంలో బిఆర్ఎస్‌పార్టీలో ఉన్న ఆయన, అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ కండువా కప్పు కున్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు గెలుపు కోసం ఆయన నిరంతరం శ్రమించారు. పార్టీ కోసం కష్టపడిన తనకు వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని ఆయన కోరుతున్నారు. అయితే, రెండు పదవులకూ పోటీ ఎక్కువగా ఉండటంతోనే నియామ కంలో జాప్యం జరుగుతోందన్న ప్రచారం జరుగుతోంది.

ఏకాభిప్రాయం కుదిరేనా..?

గతంలో చిన్న శంకరంపేట, రామాయంపేట మండ లాల ముఖ్య నాయకులతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అందరూ కూర్చుని ఏకాభి ప్రాయంతో చైర్మన్, వైస్ చైర్మన్ పేర్లను సూచించాలని ఆదేశించారు. అయినప్పటికీ, ఇప్పటివరకు కార్యవర్గ భర్తీ విషయం ఒక కొలిక్కి రాలేదు.

ఎన్నికల కోడ్ భయం...

త్వరలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉందని, ఆలోపే వ్యవసాయ మ

ఆర్టీసీ డ్రైవర్‌కు తోటి ఉద్యోగుల సాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న డిపో మేనేజర్ హరి

కూకట్‌పల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త : కూకట్‌పల్లి డిపోలో విధులు నిర్వర్తిస్తూ అకాల మరణం చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఏ. సతీష్ కుమార్ కుటుంబ సభ్యులకు డిపోలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు భరోసాను ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. తోటి ఉద్యోగుల ద్వారా వసూలు చేసిన రూ.1,50,000 డిపో అధికారులైన డిపో మేనేజర్ హరి, శ్రీలత చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా డిఎం హరి మాట్లాడుతూ డిపో ఉద్యోగస్తులు స్పందించిన తీరును ప్రశంసిస్తూ ఓదార్చే మనస్సు కన్నా సహాయం చేసే చేతులు మిన్న చెబుతూ సమాజంలోని తోటి వారికి ఆపద వచ్చినప్పుడు మేమున్నాం అనే భరోసాని చ్చే మనసులు నేడు కరువయ్యారని అన్నారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కారణం అయిన ఎం ఐలయ్య, దాసరి లక్ష్మయ్య, పి శేఖర్, అక్బర్, ఎన్ ఆర్ శీను, సాయిలు మిగతా ఉద్యోగస్తులను డిపో మేనేజర్ మనస్ఫూర్తిగా అభినందించారు.

వెంకటేశ్వర నగర్‌కు చెందిన మహిళలు కాంగ్రెస్‌లో చేరిక

పార్టీలో చేరిన మహిళలు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 19, ప్రభాతవార్త : వివేకానంద నగర్ డివిజన్‌లోని వెంకటేశ్వర్‌నగర్‌కు చెందిన పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ఉమా యాదవ్, నీరజ, లక్ష్మి, మంజుల, వెంకటలక్ష్మి, టీ. మంజుల, యామిని, మంగ, ప్రసన్న గీత, యోగితా, అరుణ కుమారి, పుష్పలత, శిరీష గాయిత్రి, సుధా, భవాని, సునీత, రేణుక శ్రావణి, వనజ కాంగ్రెస్ పార్టీలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు చేతుల మీదుగా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంజీవ్ రెడ్డి, లక్ష్మి నర్సయ్య, భారతమ్మ తదితరులు పాల్గన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

: పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

ఆరెకపూడి గాంధీని కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు

కూకట్‌పల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త : జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గ సభ్యులు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని కలిశారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ సగర ఉప్పర సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మీరు కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేని చంద్రకాంత్ రావు, జగద్గిరిగుట్ట సగర సంఘం నూతన అధ్యక్షులు వేముల సుదర్శన్ సాగర్, ప్రధాన కార్యదర్శి భీమయ్యా సాగర్, కోశాధికారి వెంకట రమణ, స్టీరింగ్ సభ్యులు రాములు, శ్రీనివాస్, సత్యనారాయణ, గంగాధర్, దయాసాగర్, రామకృష్ణ, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, బాల్ రాజు, కృష్ణ మురళి, చంద్రశేఖర్, వెంకటేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో నాలుగు డివిజన్లను పెట్టాలని వినతి

మణికొండలో నాలుగు డివిజన్లను ఏర్పాటు చేయాలని సర్కిల్ మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నేతలు

నార్సింగి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మణికొండ సర్కిల్ పరిధిలో ఉన్న జనాభా దామాషా ప్రకారం నాలుగు డివిజన్లను ఏర్పాటు చేయాలని సర్కిల్ మేనేజర్ శ్రీధర్‌కు బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రంను అందజేశారు. శుక్రవారం మణికొండ బిఆర్ఎస్ నాయకులు ధన్‌రాజ్ పుప్పాలగూడకు చెందిన నాయకులతో కలిసి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండలో 90.వేల ఓటర్లు ఉన్నారని, ఈ లెక్కనా నాలుగు డివిజన్లు మణికొండ, నెక్‌నాంపూర్, పుప్పాలగూడ, చిత్రపురి కాలనీ పేర్లతో ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరామన్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్, వెంకటేశ్వరకాలనీ, ఈవివి కాలనీ, పాయినార్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీ, గోల్కొండ హిల్స్, బ్లూ ల్యాగూన్, కోహినూర్ విల్లాస్, ప్లోటిల్లా, వుడ్ ల్యాండ్‌నస విల్లాలు అనేకం నెక్‌నాంపూర్‌లో ఉన్నాయని, నెక్‌నాంపూర్ డివిజన్‌ను కొనసాగించాలని పేర్కొన్నామన్నారు. నాలుగు డివిజన్లను ఏర్పాటు చేస్తేనే పరిపాలనా సౌలభ్యంగా ఉంటుందని, ఇందుకు అవసరమైన ఓటర్లు ఉన్నారని, మా న్యాయమైన డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని ధన్‌రాజ్ డిమాండ్ చేశారు.

విదేశీ యువతులతో వ్యభిచారం .. పోలీసుల దాడులు

గచ్చిబౌలి, డిసెంబరు 19 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ హైటెక్‌సిటీలో డ్రగ్స్, వ్యభిచార కార్యకలాపాలు ఎక్కువయ్యాయి. అసాంఘీక కార్యకలాపాలపై పోలీసులు నిఘా పెట్టి ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. ఇదే క్రమంలో హైటెక్‌సిటీ పరిధిలోని కొండాపూర్‌లో విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ ఇంటిపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో కెన్యా దేశానికి చెందిన ముగ్గురు యువతులను, ఓ విటుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొండాపూర్ పరిధిలోని మజీద్‌బండలో గత ఓ అపార్టుమెంటులో ఓ వ్యక్తి ఫ్లాటు అద్దెకు తీసుకొని వ్యభిచారం నిర్వహించసాగాడు. కెన్యా దేశం నుంచి ముగ్గురు యువతులను తీసుకువచ్చి ఫ్లాట్‌లో ఉంచి వ్యభిచారం చేయిస్తున్నాడు. ఈ విషయమై సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు గురువారం రాత్రి వ్యభిచార గృహం మీద దాడి చేశారు. ఈ దాడిలో ఓ విటుడు పట్టుబడగా, వ్యభిచారం చేస్తున్న ముగ్గురు కెన్యా దేశ యువతులను అదుపులోకి తీసుకున్నారు. యువతులను రెస్క్యూ హోంకు తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నాబార్డ్ రిటైర్ ఉద్యోగుల పెన్షన్ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన

చిక్కడపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త : నాబార్డ్ లో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగులకు సంబందించిన పెన్షన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నాబార్డ్ కేంద్ర కార్యాలయం ముందు నాబార్డ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.మోహనయ్య, హెచ్ ఆర్.శ్రీవత్స మాట్లాడుతూ నవంబర్ 1, 2017 వరకు పదవీ విరమణ చేసిన నాబార్డ్ ఉద్యోగులందరికీ సవరించిన పెన్షన్ సదుపాయాన్ని అమలు చేయాలనీ, భారత ప్రభుత్వం ఆమోదించిన విధంగా సవరించిన కుటుంబ పెన్షన్‌ను సదుపాయాన్ని, దీనిపై ఉన్న గరిష్ట పరిమితిని తొలగించి, చివరిగా పొందిన జీతంలో 30 గా నిర్ణయించిన విధంగా అమలు చేయాలనీ, గతంలో ఉన్న నిబంధనలను సవరించి, 20 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి పూర్తి పెన్షన్ పొందే సౌకర్యాన్ని కల్పించారు, దీనిని కూడా అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. పెన్షన్ మొత్తాన్ని ఉద్యోగి చివరి నెలలో పొందిన జీతం లేదా చివరి 10 నెలల సగటు జీతం

నాబార్డ్ రిటైర్ ఉద్యోగుల పెన్షన్ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన నిర్వహించిన దృశ్యం

వీటిలో ఏది ఎక్కువగా ఉంటే దాని ఆధారంగా నిర్ణయించి పెన్షన్ లెక్కింపు చేయాలన్నారు. పెన్షనర్లు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించని పక్షంలో 2026 జనవరి 5 న పార్లమెంట్ ఎదుట ధర్నా , 70-80 ఏళ్ల వయస్సు గల సీనియర్ రిటైరీల ఉపవాస దీక్ష వంటి ఉద్యమాలు చేపట్టడంతో పాటు , నాబార్డ్ ప్రధాన కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయం ముందు పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లతో ధర్నా చేస్తామని హెచ్చరించారు. నాబార్డ్ పెన్షనర్ల ఉద్యమానికి మద్దతుగా సమస్యల పరిష్కారంలో ముందుకు రావాలని కోరారు.

రూ.22 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం

చిక్కడపల్లి డిసెంబర్ 19, ప్రభాతవార్త : గాంధీనగర్ డివిజన్ పరిధిలోని పాత మయూరి థియేటర్ లేన్ లో భాగ్యనగర్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్ నుండి మెయిన్ రోడ్డు వరకు రూ: 22లక్షల జి హెచ్ ఎం సి నిధులతో మొదలైన నూతన సి సి రోడ్డు నిర్మాణం పనులను స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు బిజెపి నాయకులు, స్థానిక అపార్ట్మెంట్ వాసులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం స్థానికంగా వున్న సమస్యలను అపార్ట్మెంట్ వాసులను అడిగి తెలుసుకున్నారు. నూతన స్ట్రీట్ లైట్స్, సివరేజి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుకుని, రోడ్డు నిర్మాణం పనులతో పాటు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని సుదర్శన్ ఎలైట్, భాగ్యనగర్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్ వాసులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్

సి సి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

కుమార్ గారు,ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ వారి సిబ్బంది, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, దామోదర్, శ్రీకాంత్ వి ఎస్ టి రాజు,పి.నర్సింగ్ రావు, సురేష్ రాజు, ఆనంద్ రావు, సాయి కుమార్ మరియు స్థానిక అపార్ట్మెంట్స్ అసోసియేషన్ వాసులు ఇ.శ్రవణ్ కుమార్, శేషు,అశోక్ బాబ్జ,జ్యోతి రెడ్డి,అంజన పాల్గొన్నారు.

మాధవపెద్ది సత్యం విలక్షణ గాయక నటుడు : సముద్రాల వేణుగోపాలాచారి

చిక్కడపల్లి డిసెంబర్ 19 ప్రభాతవార్త : వివాహ భోజనంబు, వింతైన వంటకంబు పాట వినని తెలుగు వారు ఉండరని ఆ పాటను పాడిన మాధవపెద్ది సత్యం విలక్షణ గాయక నటుడు అని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై శ్రీ భారతి మ్యూజిక్ అకాడమీ అధినేత, ప్రముఖ గాయకుడు చింతలపాటి సురేష్ నిర్వహణలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో విఖ్యాత గాయకుడు నటుడు మధవపెద్ది సత్యం 26 వ వర్ధంతి సందర్భం గా ప్రఖ్యాత నటుడు జిత్ మోహన్ మిత్ర కు శ్రీ భారతి సత్యం జీవన సాఫల్య పురస్కారం తో పాటు సంగీత చైతన్య భారతి బిరుదు ప్రదానం జరిగింది. ఇదే వేదిక పై గాయనీమణులు శశికళ, విజయ లక్ష్మి లకు సంగీత భారతి పురస్కారం, మధవపెద్ది సూర్య కుమారి కి ఆదర్శ భారతి పురస్కారం ప్రదానోత్సవం సభ జరిగింది. వేదిక పై సంగీత దర్శ

ప్రఖ్యాత నటుడు జిత్ మోహన్ మిత్ర కు శ్రీ భారతి సత్యం జీవన సాఫల్య పురస్కారం ప్రధానం చేస్తున్న మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, చిత్రంలో పూర్వ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కెవి.రమణాచారి, ప్రఖ్యాత గాయకుడూ చింతలపాటి సురేష్ తదితరులు

కుడు మాధవపెద్ది సురేష్, ప్రముఖ వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్, నిర్మాత రామ సత్య నారాయణ, సూర్య మీనాక్షి, సంగీత గురువులు రామాచారి, నిర్మాత శోభా రాణి తదితరులు పాల్గొన్నారు. తొలుత చింతల పాటి సురేష్ స్వరసారధ్యంలో పాడిన మాధవపెద్ది సత్యం సినీ పాట పాటకు ప్రేక్షకుల ప్రశంస పొందారు వినోద్ బాబు బృందం మధురం గా పాటలు ఆలపించారు.

ఆసుపత్రులలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలి

సైఫాబాద్, డిసెంబరు 19 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనంగా 26 వేలుగా నిర్ణయించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనా కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. శుక్రవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన యూనియన్ రాష్ట్ర విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. గతంలో వైద్య శాఖాధికారులు వేతనాలు పెంచడానికి అంగీరించడం జరిగిందని, ప్రస్తుతం ఇందుకు వ్యతిరేకంగా ప్రకటనలు రావడంతో కార్మికులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. గతంలో జివొ నెంబరు 60 ప్రకారం వేతనాలు చెల్లిస్తామని టెండర్ ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వం వేతనాలు చెల్లించకుండా గత మూడు సంవత్సరాల నుంచి కార్మికుల శ్రమశక్తిని దోపిడీ చేస్తున్నదని, రాబోయే రోజుల్లో 26 వేలు వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర

సమావేశంలో మాట్లాడుతున్న ఎం.డి.యూసఫ్. చిత్రంలో ఎం.నర్సింహ్మా తదితరులు

ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా మాట్లాడుతూ తమ యూనియన్ పోరాటాల వల్లనే కార్మికులకు కొన్ని హక్కులను సాధించడం జరిగిందని, రాబోయే టెండర్‌లో కార్మికులకు కనీస వేతనాలు కార్మిక చట్టాల అమలు, కనీస బోనస్ తదితర హక్కుల సాధన కోసం కార్మికులు పోరాటాలు చేసి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. యూనియన్ నిర్మాణంలో భాగంగా జనవరి మాసంలో జిల్లా మహాసభలు, ఫిబ్రవరి 8వ తేదీన వరంగల్‌లో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు లక్ష్మీబాయి, హసీనాబేగం, పి.సురేష్, రమేష్, జయలక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజల వెంటే మేముంటాం

: ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు

అవంతినగర్ తోటలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు.

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 19, ప్రభాతవార్త : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తాను ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు అండగా నిలవడం జరుగుతుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం మోతీనగర్ ప్రాంతంలోని అవంతినగర్ తోట కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో రూ.20 లక్షల వ్యయంతో షెడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మహేందర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవంతినగర్ తోట కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణ పనులకు స్థానికంగా కొందరు అడ్డుకుంటున్నారని అలాంటి వారి బెదిరింపులకు లొంగకుండా ప్రజలకు సౌకర్యంగా ఉండేలా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. సొసైటీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడటంతో పాటు అభివృద్ధిని అడుగడుగునా అడ్డుకుంటున్నారని అలాంటి సొసైటీని రద్దు చేయాలని స్థానికులు కోరారు. తాను తగిన విధంగా చర్యలు తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా కాలనీలోని పోచమ్మ గుడి దగ్గర కాలనీకి సంబంధించిన ప్రహరీ గోడ శిథిలావస్థకు చేరి కూలిపోవటం జరిగిందని దాన్ని పునర్నిర్మించేందుకు స్థానక కార్పొరేటర్ నిధులతో నిర్మాణం చేపడతామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, సెక్రటరీ సత్యనారాయణ స్వామి, నాగేశ్వర్‌రావు, సుబ్బారావు, నారాయణ, వెంకటయ్య, భిక్షపతి, దత్తాత్రేయతో పాటు వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

ఉందాబజార్‌లో కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేయండి

జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్,డిసెంబరు 19 ప్రభాతవార్త : దూద్‌బౌలి ఉందా బజార్‌లో బస్తీ వాసులు సొంత నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పనులు సకాలంలో నిలిచి పోయాయని కమ్యూనిటి హాల్ భవనాన్ని తొలగించి కొత్త కమ్యూనిటీ హాల్‌ను నిర్మాంచాలని కోరుతూ జిహెఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌కు బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ వినతి పత్రం అందజేశారు.ఈ విషయమై సానుకూలంగా స్పందించిన కమిషనర్ తక్షణమే చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిని స్థలాన్ని పరిశీలించి కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని పులిపాటి రాజేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మీర్ మహమూద్ అలీ,జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు

మోండా మార్కెట్‌లో ప్లాస్టిక్ దుకాణం దగ్ధం

కంటోన్మెంట్,డిసెంబర్ 19 ప్రభాతవార్త: మోండా మార్కెట్‌లోని ఇస్లామియా హై స్కూల్‌కు ఎదురుగా ఉన్నా ప్లాస్టిక్ వస్తువులు అమ్మే దుకాణంలో దగ్ధమైన సంఘటన శుక్రవారం రాత్రి మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు,ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మోండా మార్కెట్‌లోని శ్రీరామ ఎంటర్ ప్రైజెస్ యజమాని దినేశ్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా ప్లాస్టిక్ సామాండ్లు, ఇస్త్రీ కట్టలు, ప్లాస్టిక్ గ్లాస్‌ల వ్యాపారం కొనసాగిస్తున్నాడు. వ్యాపారంలో నష్టం వచ్చిందని గత కొన్ని రోజుల నుంచి ప్లాస్టిక్ దుకాణాన్ని మూసి వేశాడు. షాట్ సర్క్యూట్ కారణంతో ఆ దుకాణంలో మంటలు అంటుకొని చుట్టుప్రక్కలకు వ్యాపిస్తుండగా విషయం తెలుసుకున్న స్థానికులు అగ్ని మాపక సిబ్బందికి, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి రెండు అగ్నిమాపక వాహనాలతో మంటలను అదుపు చేశారు. దట్టమైన పొగ,మంటలు ఎగసిపడడంతో విద్యుత్ సరఫరా నిలిపి వేసి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు తెలిపారు.

క్రీడలలో పాల్గొనే విద్యార్థులు విద్యాపరంగా మెరుగ్గా రాణిస్తారు

-భారత బాడ్మింటన్ క్రీడాకారిణి పద్మభూషణ్ సైనా నెహ్వాల్

హైదరాబాద్, డిసెంబరు 19 ప్రభాతవార్త

క్రీడలలో పాల్గొనే విద్యార్థులు విద్యాపరంగా మెరుగ్గా రాణిస్తారని భారత బాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్స్ విజేత, పద్మభూషణ్ సైనా నెహ్వాల్ తెలిపారు.గుండ్లపోచంపల్లి, డిఆర్ఎస్ఐఎస్ క్యాంపస్‌లో జరిగిన డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ 23వ వార్షిక క్రీడా పోటీల ముగింపు ఉత్సవాలలో సైనా నెహ్వాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డిజిపి డా.అనిల్ కుమార్, డిఆర్ఎస్ఐఎస్ చైర్మన్ దయానంద్ అగర్వాల్, డైరెక్టర్‌లు అంజనీకుమార్ అగర్వాల్, సంజయ్‌అగర్వాల్, గర్వ అగర్వాల్, స్పోర్ట్స్ చీఫ్ కోచ్ డా. మురమళ్ళ భారత్ కుమార్, అడ్మిన్ హెడ్ వినోద రంజన్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, హెడ్ ఆఫ్ బోర్డింగ్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ క్యాంపస్ లో కొత్తగా ఏర్పాటు చేసిన బాడ్మింటన్ కోర్ట్ ఆమె ప్రారంభించి విద్యార్థులతో బాడ్మింటన్ ఆడారు.అనంతరం క్రీడా పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు ట్రోఫీలు, కప్, సర్టిఫికెట్‌లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాల స్పోర్ట్స్ డే కోసం విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తారని, ఇది విద్యార్థులకు వారి ప్రతిభ, పోటీ స్ఫూర్తి మరియు ఐక్యతను ప్రదర్శించడానికి ఇచ్చే గొప్ప అవకాశం అన్నారు. విద్యతోపాటు క్రీడలు మానవ జీవితంలో ఒక ముఖ్యమైన భాగం అని, అవి వ్యక్తిత్వాన్ని రూపొందించడం, మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, క్రమశిక్షణ మరియు జట్టుకృషి యొక్క విలువలను బోధించడం చేస్తాయన్నారు. పిల్లలలో క్రీడలు,ఆటలను ప్రోత్సహించడంలో పాఠశాలలు భారీ పాత్ర పోషించాలని, పాఠశాలలు తమ రోజువారీ షెడ్యూల్‌లో క్రీడలను చేర్చి, క్రమం తప్పకుండా క్రీడా పోటీలు, టోర్నమెంట్‌లు నిర్వహించాలని సైనా నెహ్వాల్ కోరారు. డా.అనిల్ కుమార్ మాట్లాడుతూ డిఆర్ఎస్ఐఎస్ యాజమాన్యం క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్ వంటి ప్రతి క్రీడలలో విద్యార్థులకు పాల్గొనేలాచేసి దేశీయ, అంతర్జాతీయ పోటీలకు పంపడం అభినందనీయం అన్నారు. దయానంద్ అగర్వాల్ మాట్లాడుతూ ఏ క్రీడా రంగంలోనైనా శిక్షణ పొందేలా డిఆర్ఎస్ఐఎస్ యాజమాన్యం మౌలిక సదుపాయాలు కల్పించిందన్నారు.

బాడ్మింటన్ కోర్ట్ ప్రారంభించి విద్యార్థులతో బాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారిణి పద్మభూషణ్ సైనా నెహ్వాల్

డివిజన్‌ల పేరుతో కెపిహెచ్‌బి కాలనీని మూడు ముక్కలు చేయొద్దు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 19, ప్రభాతవార్త : జిహెచ్ఎంసి డివిజన్ల తాజా పునర్విభజనలో భాగంగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరొందిన కేపిహెచ్బి కాలనీని విభజించి మూడు ముక్కలు చేయవద్దు అని కెపిహెచ్బి కాలనీ మొదటి రోడ్డు గాంధీ బొమ్మ దగ్గర కెపిహెచ్‌బి కాలనీ వాసులు శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. కాలనీ రోడ్డు నెంబర్ ఒకటి నుంచి కల్వరి టెంపుల్ వరకు కెపిహెచ్‌బి కాలనీ డివిజన్ అని, బాలాజీ నగర్ డివిజన్ అని, వసంత నగర్ డివిజన్ అని మూడు ముక్కలుగా చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 46 సంవత్సరములు క్రితం ఆవిర్భవించిన కెపిహెచ్‌బి కాలనీ అస్తిత్వం కోల్పోతుందని అలా కాకుండా కెపిహెచ్‌బి కాలనీ రోడ్ నెంబర్ 1 నుంచి జేఎన్టీయూ రోడ్డు వరకు కెపిహెచ్‌బి కాలనీ డివిజన్ 1గా, జేఎన్టీయూ రోడ్డు నుంచి కల్వరి టెంపుల్ ముందు రోడ్డు వరకు కెపిహెచ్‌బి కాలనీ డివిజన్ 2గా చేయాలని కాలనీవాసులందరూ ముక్తకంఠంతో కోరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు కట్టా నరసింగరావు, కొల్లా శంకర్, షేక్ సత్తార్, జె ఎస్. నారాయణరావు, రాచకొండ భాస్కర్, ముప్పాళ్ళ సాంబశివరావు, గాలి బాలాజీ, శరత్

గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

బాబు, షేక్ మహబూబ్, అకనంబట్టు కుమార్ రెడ్డి, ఎలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, అట్లూరి దీపక్ చౌదరి, ప్రసాద్, అంజి, గోవర్ధనాచారి, ఆర్కే చౌదరి, పట్లోళ్ల సాయి నాథరెడ్డి, తులసి రెడ్డి, ఆర్ వి సత్యనారాయణ, మదన్, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, నంద్యాల రవి, నరసింహులు, శ్రీనివాస్, తమ్మినేని ప్రవీణ్ కుమార్, గంధం కరుణాకర్ నాయుడు, కోక్కిలగడ్డ ఫణికుమార్, దొడ్డి రంగస్వామి తదితరులు పాల్గొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి ముమ్

సర్పంచ్‌గా గెలుపు ధృవీకరణ పత్రం అందుకున్న స్వరూప (ఫైల్‌ఫోటో)

కాంగ్రెస్ గూటికి జిల్లలగడ్డ సర్పంచ్...!

రెండు రోజుల్లో ప్యానల్‌తో సహా చేరే అవకాశం

హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 19, ప్రభాతవార్త : మండలంలోని జిల్లలగడ్డ సర్పంచ్‌గా రెండవసారి ఎన్నికైన లావుడ్య స్వరూపలింగానాయక్ బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు అందిన సమాచారం మేరకు తెలిసింది. లావుడ్య స్వరూపలింగానాయక్ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు. చేసిన అభివృద్ధి పనులే గెలిపించాయని చెప్పుకొచ్చిన ఆమె రెండవసారి సర్పంచ్‌గా ఎన్నికకావడంతో అధికారంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లేకపోవడంతో గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్యానల్‌తో సహా మరో రెండు రోజుల్లో చేరే అవకాశం ఉందని ఈ ప్రాంతంలో పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. అయితే ఈ విషయంలో 'ప్రభాతవార్త' స్వరూపలింగానాయక్‌ను వివరణ కోరగా బిఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచిన తమను ఇప్పటివరకు మాజీ ఎమ్మెల్యేగానీ, పార్టీ శ్రేణులుగాని కనీసం శుభాకాంక్షలు తెలపలేదని, మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ సౌమ్యుడని, ఎప్పుడు ఏ పని చెప్పినా వెంటనే చేసేవాడని గుర్తు చేశారు. పార్టీ శ్రేణుల తీరు కాస్త బాధ అనిపించిందని, పార్టీ వీడాలి అనే ఉద్దశం లేకున్నా అధికారపార్టీలో ఉంటేనే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందనే ఆకాంక్షతో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో చేరాలని ఆలోచన చేస్తున్నట్లు తన మనసులో మాట బయటపెట్టారు.

అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

నూతన సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్

నూతన సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, డిసెంబరు 19,ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన శేరిపల్లి ఆంజనేయస్వామి తాపీ అండ్ సెంట్రింగ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నూతన సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్, ఉపసర్పంచ్ కన్నారెడ్డి తోపాటు వార్డు సభ్యులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షులు చెరుకు నారాయణ, గ్రామ సంఘం అధ్యక్షులు రాగిరి కనకయ్య, సంఘం ప్రతినిధులు గుడిమల్ల హనుమంతు, కోరబోయిన శ్రీనివాస్, జంగపల్లి యాదగిరి, జి.చంద్రం, బబ్బురు కనకయ్య, ఎం.బాబు, గణేష్, యాదగిరి, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. అలాగే చిన్నకోడూరు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్‌ను పూలమాలు, శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుడిసె లక్ష్మయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పంపరి కనకయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మయ్య, డైరెక్టర్లు, గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై విద్యార్థుల ప్రతిజ్ఞ

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

గజ్వేల్, డిసెంబరు 19 (ప్రభాతవార్త): పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం టాస్క్ బృందం, బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబాన్ని క్యాన్సర్ బారిన పడకుండా కాపాడతామని, పొగాకు, మద్యానికి, చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు కలిగి క్రమంతప్పకుండా వ్యాయామం చేస్తూ, ఒత్తిడిలేని సమతుల్య జీవితాన్ని గడుపుతామని, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను ముందుగానే పసిగట్టవచ్చని, వైద్యుని సలహా మేరకు సూచించిన వ్యాక్సిన్‌లను, మందులను వాడుతూ చికిత్స కంటే నివారణ మేలు..కుటుంబాన్ని, సంఘాన్ని క్యాన్సర్ బారి నుండి కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ ఎంఎం.లక్ష్మి, ప్లేస్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ సిహెచ్.శోభారాణి, టిఎస్‌కేసి కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.శ్రీలత, డాక్టర్ మురళీధర్, టిఎస్‌కెసి మెంటార్ సందీప్, మహేంద్ర ప్రైడ్ క్లాస్ ట్రైనర్ భవాని పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం: ఎమ్మెల్సీ

గజ్వేల్, డిసెంబరు 19(ప్రభాతవార్త): క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రజ్ఞాపూర్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా స్పోర్ట్స్ మీట్ క్రీడలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట ఆంక్షరెడ్డి, ప్రిన్సిపాల్ సుధారాణితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గురుకుల పాఠశాలను ఏర్పాటుచేసి ప్రతి విద్యార్థిపై సుమారు రూ.1.25 లక్షలు ఖర్చుచేస్తూ నాణ్యమైన విద్యను అందించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యపై దృష్టిసారించాలన్నారు. అనంతరం తూంకుంట ఆంక్షరెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్‌స్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాలల్లోనూ కార్పొరేట్‌స్థాయి విద్యను అందిస్తూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పది గురుకుల పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మతీన్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ మాజీ అధ్యక్షుడు సమీర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

మళ్లీ కెసిఆరే సిఎం కావాలని కోరుకుంటున్న ప్రజలు

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు



బిఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరీష్‌రావు

గజ్వేల్, డిసెంబరు 19 (ప్రభాతవార్త): మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీ నేత పండరి రవీందర్‌రావు ఆధ్వర్యంలో హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాలకోర్ అని, గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 92 మంది బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలిచారని, గజ్వేల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ లేదు అనడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గంలో 40 శాతం సర్పంచ్ స్థానాలు గెలుచుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంకా మూడు సంవత్సరాలు అధికారంలో ఉంటుందని, అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించలేకపోయిందని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, సర్పంచ్ అభ్యర్థులకు ఏ పార్టీకి సంబంధించిన గుర్తు లేకపోయినా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు అత్యధికంగా గెలవడం శుభ పరిణామమన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 80 శాతం నుండి 90 శాతం, 100 శాతం డిసిసిలు, జెడ్‌పిటిసిలు 99 శాతం, మున్సిపల్‌లో బిఆర్ఎస్ పార్టీ గెలిచిందని గుర్తుచేశారు. ఎన్నికలకోడ్‌ను ఉల్లంఘించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు జిల్లాల్లో పర్యటన పెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి నిస్సిగ్గుగా లెక్కలు తారుమారుచేసి రేవంత్‌రెడ్డి అబద్ధాలు ఆడుతున్నారని మండిపడ్డారు. రెండు సంవత్సరాల పాలనలో గజ్వేల్ రోడ్లకు తట్టెడు మట్టి ఎత్తలేదని ఆరోపించారు. గజ్వేల్‌కు చేసింది ఏమీలేదని విమర్శించారు. గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్‌తో పిల్లలు దవాఖానలకు పోతే ఎంజిఎం ఆసుపత్రిలో మంచాలపై ఎలుకలు తిరుగుతుంది ముఖ్యమంత్రికి కనబడడంలేదా అని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరి కండువాలు కప్పుకొని సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారం చేసింది నిజం కాదా అని, ప్రస్తుతం ఉన్న స్పీకర్ పార్టీ పిరాయించిన ఎమ్మెల్యేలకు వత్తాసు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. బరాబర్ బిఆర్ఎస్ పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలను ప్రజలే చీకొడతారని, వారిపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ మాజీ మాదాసు శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు బెండె మధు, మద్ది రాజిరెడ్డి, రమేష్‌గౌడ్, మనోహర్‌రావు, కొడిత్యాల భాస్కర్, అరిగె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సర్పంచులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి : చంద్రశేఖర్‌రెడ్డి

మర్కుక్, డిసెంబరు 19(ప్రభాతవార్త): ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధికి కృషిచేయాలని నూతన సర్పంచ్‌లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శుక్రవారం ఆయన శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో చేబర్తి సర్పంచ్ ర్యాకం యాదగిరి, గణేష్‌పల్లి సర్పంచ్ రామరాజు, యూసుఫ్‌ఖాన్‌పల్లి-గంగాపూర్ సర్పంచ్ గడ్డం శ్యామల ప్రవీణ్, దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు, అంగడికిష్టాపూర్ సర్పంచ్ కొండల్‌రెడ్డి, ఎర్రవల్లి సర్పంచ్ కవిత రాంమోహన్‌రెడ్డి, జగదేవ్‌పూర్ మండల పరిధిలోని గొల్లపల్లి సర్పంచ్ మహేష్, తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి సర్పంచ్ అనురాధ బాబు ఉన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మీపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని, గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భాగ్య బాలరాజు, గడ్డం ప్రసాద్, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు స్వామి, ర్యాకం రమేష్, జగన్నాథ్‌సింగ్, జగదీశ్వర్‌సింగ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గురుజవాడ సర్పంచ్‌ను సన్మానించిన నరోత్తం



సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం

జహీరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త: కోహీర్ మండల పరిధిలోని గురుజువాడ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన ప్రియాంకరాజేందర్‌ను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం శుక్రవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బర్కత్ అలీ, ఏసురత్నం, రాణెమ్మలు తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి సర్పంచ్‌ని సన్మానిస్తున్న ముస్లిం కమిటీ

వెల్దుర్తి, డిసెంబరు 19, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మసీదులో బిజెపి బలపరిచిన అభ్యర్థి దండం ఆదర్శ్ సర్పంచ్‌గా గెలుపొందడంతో శుక్రవారం ముస్లిం కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్పంచ్‌తోపాటు బిజెపి అంగడిపేట శ్రీనివాస్ గౌడ్, కోదండ శేఖర్‌గౌడ్, కిచ్చుగారి శ్రీనివాస్, మల్లేశంగౌడ్‌లనుసైతం ముస్లింకమిటీ నాయకులు ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో ముస్లింకమిటీ నాయకులతోపాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దండం ఆదర్శ్‌ను మసీదులో సన్మానిస్తున్న ముస్లింకమిటీ సభ్యులు

గెలిచిన విశ్వబ్రాహ్మణ వార్డుమెంబర్లకు సన్మానం

వార్డుమెంబర్లను సన్మానిస్తున్న విశ్వకర్మ సంఘం సభ్యులు

నర్సాపూర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:

నర్సాపూర్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్వకర్మ కులస్థులకు చెందిన నాయకులు గ్రామ పంచాయతీల్లో వార్డుమెంబర్లుగా గెలిచిన సందర్భంగా శుక్రవారం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నర్సాపూర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డుమెంబర్లుగా నర్సాపూర్ మండలం చిప్పల్‌తుర్తి గ్రామ పంచాయతీకి విజయలక్ష్మి భాస్కరాచారి గెలుపొందగా, అహ్మద్‌నగర్‌లో కమ్మరి లక్ష్మణ్‌చారి, కమ్మరి ఆనంద్‌చారి, లింగాపూర్‌లో వడ్ల నవీన్‌చారి కాగా, కౌడిపల్లి మండలం ముట్రాజ్‌పల్లి వార్డుమెంబర్‌గా గెలిచిన వడ్ల శ్రీనివాస్‌చారిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఇంధనరంగంలో నూతన ఆవిష్కరణలకు సదస్సు

సదస్సులో పాల్గొన్న కళాశాల ప్రతినిధులు తదితరులు

నర్సాపూర్, డిసెంబరు 19 ప్రభాతవార్త : ఇంధన రంగంలో నూతన ఆవిష్కరణలు పరిశోధన అవకాశాలను అన్వేషించడానికి ఈసదస్సు దోహదపడుతుందని అమెరికా క్లెమ్సన్ విశ్వ విద్యాలయం ప్రముఖ నిపుణులు ఐఈఈఈ ఫెలో విశిష్ట లెక్చరర్ ప్రొఫెసర్ గణేష్‌కుమార్, వేణ యుగమూర్తిలు పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విభాగం ఐఈఈఈ, ఐఈఎస్ హైదరాబాద్ సెక్షన్ స్టూడెంట్స్ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అమెరికా క్లెమ్సన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ గణేష్‌కుమార్, వేణ యుగమూర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగపు అధిపతి డాక్టర్ కాటూరి రాయుడు కళాశాల మేనేజర్ బాపిరాజు టిఎల్ఎన్ సురేష్, ఏఓలతోపాటు కళాశాల వివిధ విభాగాధిపతులు జీన్స్ ఫ్యాకల్టీ మెంబర్స్, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శూన్యం అమావాస్య

నాగల్‌గిద్ద/న్యాల్‌కల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:శూన్యం అమావాస్యను న్యాల్‌కల్, నాగల్‌గిద్ద మండలాల్లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లల్లో ఆహారపదార్థాలను తయారు చేసుకుని వ్యవసాయ పొలాలకు చేరుకుని వ్యవసాయ క్షేత్రంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ స్నేహితులు, సన్నిహితులతో కలిసి భుజించి పండగను పసందుగా జరుపుకున్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం...

పాపన్నపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త : మండలంలో నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నర్సింలు తెలిపారు. 132కేవి మిన్‌పూర్ సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతుల కారణంగా ఆయా గ్రామాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాలు మానుకోవాలి

ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, డిసెంబరు 19 (ప్రభాతవార్త): సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌నియోజకవర్గంలో గెలిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లను సెక్రటేరియట్‌కు కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి కానీ తీసుకువస్తామని, ఎందరు గెలిచారో లెక్కపెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రి స్థాయిని మరిచి అబద్ధాలు, అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గజ్వేల్ నియోజకవర్గంలో 179 స్థానాలకుగానూ బిఆర్ఎస్ పార్టీ 92 స్థానాలు గెలిచిందని, కాంగ్రెస్ పార్టీ 68 స్థానాలు కైవసం చేసుకోగా బిజెపి 5 ఇతరులు 14 స్థానాలు కైవసం చేసుకున్నారని, ఇది తెలియక రేవంత్‌రెడ్డి గజ్వేల్ లీడర్ల మోసపూరితమైన అబద్ధాలు నమ్మి మీడియా ముఖంగా ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చి రేవంత్‌రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అబద్ధాలు, అసత్యాలు మాట్లాడవద్దని రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. పంచాయతీరాజ్ చట్టంలో రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎంతో గ్రామ సర్పంచ్ అంతే అని, బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచులు ఎవరూ భయపడవద్దని, గ్రామపంచాయతీ నిధులు ప్రతి ఊరికి వస్తాయని, నిధులను అడ్డుకోవడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వల్ల కాదన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికలు ఆలస్యంగా పెట్టి గ్రామాల అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని అడ్డుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం,రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, అందుకే సర్పంచ్ ఎన్నికల్లో 50 శాతం ఓట్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి రాలేదని వివరించారు.

ఈ కార్యక్రమంలో గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, నవాజ్‌మీరా, బెండె మధు, ఊడెం కృష్ణారెడ్డి, అనంతుల ప్రశాంత్, రామచంద్రం, ప్రతాప్‌రెడ్డి, ఖాజా విరాసత్ అలీ, మద్ది రాజిరెడ్డి, హైదర్‌పటేల్, ఆకుల దేవేందర్, రఘుపతిరెడ్డి, పాల రమేష్‌గౌడ్, ఉమర్, అహ్మద్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అత్తు

రాష్ట్రంలో ప్రజాపాలన

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 19, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజాపాలన సాగిస్తుందని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుండడంతోనే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపు నిలిచారని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపి ఒక్కటైనా కాంగ్రెస్‌పార్టీని అడ్డుకోలేకపోయారని తెలిపారు. బిజెపి,బిఆర్ఎస్ చీకటి ఒప్పందాలు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీపై ఎన్నికుట్రలు చేస్తున్నా ప్రజలు తిరస్కరిస్తున్నారని తెలిపారు.బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిందన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో పేదల కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. ఓవైపు బిఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులను కడుతూనే సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. త్వరలో జరిగే ఎంపిటిసి, జడ్పీటిసి, మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌కే పట్టంకట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మధు,గాయజుద్దీన్, హర్షద్, బాబా, విజయ్, డానియల్, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే నిజమైన అభివృద్ధి : బబ్బూరి మల్లేష్‌గౌడ్

మాట్లాడుతున్న బబ్బూరి మల్లేష్‌గౌడ్

మర్కుక్, డిసెంబరు 19 (ప్రభాతవార్త): గత ప్రభుత్వం మర్కుక్ గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇల్లు, దళితబంధు, కొత్త రేషన్‌కార్డులు, మూడు ఎకరాల భూమి, ఇంటింటికి ఉద్యోగం వంటి హామీల్లో ఏ ఒక్క దానినీ అమలు చేయలేకపోయిందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బబ్బూరి మల్లేష్‌గౌడ్ విమర్శించారు.శుక్రవారం మర్కుక్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రజలకు కనిపించే అభివృద్ధిని అందించిందన్నారు. ఇప్పటికే గ్రామంలో 120 కొత్త రేషన్‌కార్డులు, 70 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని వెల్లడించారు. అలాగే ప్రతి ఇంటికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, రైతులకు ఊరటగా రూ.2 లక్షలవరకు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రుణమాఫీ పూర్తిగా అమలుచేశామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే నేడు అనవసర విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. వాటిని కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, వంటిమామిడి ఏఎంసి డైరెక్టర్ గుండా శంకర్, నాయకులు జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, రమేష్, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, బాబు, మల్లేష్, రాజన్నగారి మాధవరెడ్డి తదితరులు పాల్గొన

రంగుల అన్వేషణలో ప్రతిభా ప్రదర్శన

ప్రతిభాప్రదర్శన తిలకిస్తున్న దృశ్యం

వటాన్‌చెరు, డిసెంబరు 19, ప్రభాతవార్త:
జిఎస్ హెచ్ఎస్‌లోని లలితకళలవిభాగం ఆధ్వర్యంలో రంగుల అధ్యయన కోర్సు ఫలితాలను ప్రదర్శించే ప్రదర్శనను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఇందులో రంగు సిద్ధాంతం, దాని వ్యక్తీకరణ వినియోగాల లోతైన విశ్లేషణను ప్రతిబింబించేలా విద్యార్థులు కళాకృతులను ప్రదర్శించారు. పాఠ్యాంశాలలో భాగంగా, విద్యార్థులు లియోనార్డో డావిన్సీ, పాబ్లో పికాసో, విన్సెంట్ వాన్ గోహ్, సాల్వడార్ డాలీ, రాజా రవివర్మ, జామిని రాయ్ వంటి ప్రముఖ కళాకారులచే ప్రేరణపొందిన మాస్టర్ కలర్ స్కీములను విశ్లేషించి సాధన చేశారు. లలితకళల విభాగం ఆచార్యుడు డాక్టర్ ఆదిశేషయ్య సాడే మార్గదర్శనంలో ఈ ప్రదర్శనను గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్.రావు ప్రారంభించారు.

సర్పంచ్ పదవి కోసం పాదయాత్ర

-అమ్మవారిని దర్శించుకున్న సర్పంచ్

పాదయాత్ర చేస్తున్న సర్పంచ్

చిలిపిచెడ్, డిసెంబరు 19, ప్రభాతవార్త:
సర్పంచ్‌పదవి తనకుదక్కితే అమ్మవారిదర్శనానికి కాలినడకన పాదయాత్రగా వచ్చి దర్శించుకుంటానని సర్పంచ్ అభ్యర్థి శపథంపట్టి ఎన్నికల్లో పోటీ చేయగా, ఆయన భారీమెజారిటీతో గెలుపొందారు. చిలిపిచెడ్ మండలంలోని బండాపోతుగల్‌గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వీరన్నగారి లక్ష్మిప్రవీణ్‌రెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి రామయ్యగారి రజితబాల్‌రెడ్డిపై 3ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. అయితే తమ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్‌గా విజయం సాధిస్తే పాదయాత్ర చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు మొక్కుకున్నట్లు తెలిపారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులంతా కలిసి బండాపోతుగల్ గ్రామంలోని పోలేరమ్మ ఆలయం నుండి 70మందికి పైగా నాయకులు కౌడిపల్లి మండలంలో ప్రసిద్ధిగాంచిన తునికి నల్లపోచమ్మ ఆలయానికి తరలివెళ్లి అక్కడ అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి తమ సర్పంచ్‌పై అభిమానాన్ని చాటుకున్నారు.

పేట ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

సదాశివపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త:
క్రైస్తవుల ఆరాధ్య దైవమైన క్రిస్టమస్ వేడుకలను ముందుగానే సంబరంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా సదాశివపేటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయశంకర్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈసందర్భంగా క్రైస్తవులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు నామస్మరణతో పాటలు పాడి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ గాయత్రి, డాక్టర్ పరశురాం, డాక్టర్ విష్ణు, తేజ సిస్టర్, ఆసుపత్రి సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

నూతన సర్పంచులను సన్మానించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్

-నూతన సర్పంచ్‌లను సన్మానించిన గుజ్జపు మచ్చేందర్

కల్హేర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:
కల్హేర్‌మండలంలో నూతనంగా ఎంపికైన సర్పంచ్‌లను జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని పోమ్యనాయక్‌తండాలో బిఆర్ఎస్‌మద్దతులో సర్పంచ్‌గా ఎన్నికైన కేతవత్ వెంకట్‌నాయక్, ఇంద్రానగర్ సర్పంచ్ ఉప్పరి సంగయ్య, 1వవార్డు సభ్యునిగా ఎన్నికైన సంతోష్‌నాయక్‌లను గుజ్జపు మచ్చేందర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌ను సన్మానించిన సర్పంచ్

మనూర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:
మండలంలో మూడవ విడతలో జరిగిన పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని 2పంచాయతీల్లో ఉపసర్పంచ్‌ల ఎంపిక వాయిదాపడగా, 20పంచాయతీల్లో ఉపసర్పంచ్‌లను, వార్డుసభ్యులు ఎన్నుకున్నట్లు మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఉపసర్పంచ్‌లుగా ఎన్నికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అతిమ్యాలలో సంజీవ్ కొఠారి, బెల్లాపూర్‌లో పోతలు లక్ష్మి, బోరంచలో మొల్ల కరీం, దవ్వూర్‌లో నాగయ్యస్వామి, ధన్వారర్‌లో కాశీనాథ్‌రావు, దోసపల్లిలో ప్రభాకర్, దుదిగొండలో ప్రతిభ, కమలాపూర్‌లో వెంకట్‌రావు, ముక్తంపూర్‌లో మాణిక్యమ్మ, మైకోడ్‌లో బీరమ్మ, ఎన్జీ హుక్రానాలో సుజాత, పులుకుర్తిలో అయూబ్, రాయిపల్లిలో కైరున్‌బీ, రానాపూర్‌లో బేబమ్మ, సెలిగిరాలో రాజ్‌కుమార్, తిమ్మాపూర్‌లో కవితబాయి, తోర్నాలలో వినోద, తుమ్మూర్‌లో మాణిక్‌రెడ్డి, ఉసిరికెపల్లి సవితబాయి, ఎల్గోయిలో చాకలి అంజన్నలు ఉపసర్పంచ్‌లుగా ఎంపికయ్యారు. ఇదిలా ఉండగా మండల కేంద్రమైన మనూర్‌తోపాటు మండల పరిధిలోని బాదల్‌గావ్‌లో ఉపసర్పంచ్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.

భార్యల స్థానంలో భర్తల ఆధిపత్యం షురూ

సదాశివపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త:
పేరుకు మహిళా రిజర్వేషన్, ఆధిపత్యం మాత్రం భర్తలదే.. కొన్ని నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామాలు సోమవారం నుండి రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళుతున్నాయి. గ్రామాలలో సర్పంచ్ పదవికి పవర్‌ఫుల్ అధికారాలు ఉంటాయి. అందుకే ఈపదవిని సొంతం చేసుకోవడానికి ఎంతఖర్చైనా పెట్టడానికి వెనుకాడరు. పదవులలో కాని, ఉద్యోగాలలో కాని మహిళలకు సమానహక్కు కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బాగానే ఉంది. కాని ఆ మహిళల్లో చాలామంది ఇంటికి మాత్రమే పరిమితమవుతున్నారు. వారి స్థానంలో వారు చేయవలసిన పనులు, నిర్ణయాలు అన్నీ భర్తలే చూసుకుంటారు. అజమాయిసీ కూడా వారిదే ఉంటుంది. మహిళలను ఉన్నత స్థానాలకు తీసుకురావాలన్న ప్రభుత్వ ఆకాంక్ష దీనివల్ల నెరవేరలేకపోతుంది. చాలామంది మహిళలలో రాజకీయ పరిజ్ఞానం లేకపోయినప్పటికీ, వారిని పదవులలో నియమించినప్పుడు ఆయా పనులకు సంబంధించిన విషయాలు తెలుసుకొని నిర్ణయాలు తీసుకునేటట్లుగా అధికారులు కృషిచేయాలి. ఇక సర్పంచ్ పదవుల ప్రమాణస్వీకారం అనంతరం ఆధిపత్య పోరు ఎలా ఉంటుందో, వేచి చూడక తప్పదు.

యూరియాను ఫర్టిలైజర్ యాప్ ద్వారా కొనుగోలు చేయాలి

న్యాల్‌కల్/సిర్గాపూర్/అల్లాదుర్గం, డిసెంబరు 19, ప్రభాతవార్త:
రైతులు యూరియాను ఫర్టిలైజర్ యాప్ ద్వారా కొనుగోలు చేయాల్సి ఉంటుందని న్యాల్‌కల్, సిర్గాపూర్, అల్లాదుర్గం మండలాల వ్యవసాయ అధికారులు అవినాశ్‌వర్మ, హరికృష్ణ, రాజేష్‌లు సూచించారు. ఫర్టిలైజర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని స్లాట్ బుక్ చేసుకుంటే ఒక రోజు వ్యవధిలో సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో యూరియాను తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతులు తమ ఇంటి వద్ద కూర్చుని వారి మొబైల్ ఫోన్లో ప్లేస్టోర్‌లో ఫర్టిలైజర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుకింగ్ ఈనెల 20వ తారీఖు నుంచి ప్రారంభం అవుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి డాక్టర్ అల్లాని కిషన్‌రావు పేరుపెట్టాలి

-తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, జనంబాట సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఇరిగిజ్జ మురళీకృష్ణ
-కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేత



జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, డిసెంబరు 19, ప్రభాతవార్త:
పటాన్‌చెరు ప్రాంత ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన పర్యావరణ యోధుడు దివంగత డాక్టర్ అల్లాని కిషన్‌రావు సేవలను గుర్తిస్తూ, పటాన్‌చెరు పట్టణంలో నూతనంగా నిర్మించిన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి ఆయన పేరు పెట్టాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, జనంబాట సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఇరిగిజ్జ మురళీకృష్ణ డిమాండ్ చేశారు. పటాన్‌చెరు అంటే పరిశ్రమలు, కాలుష్యం, ఆరోగ్య సమస్యలు అని రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్యం కోసం న్యాయస్థానాల దాకా పోరాడి, జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటి) తీర్పు ద్వారా పరిశ్రమల నుంచి సిఎస్ఆర్ నిధులు సాధించడంలో దివంగత డాక్టర్ అల్లాని కిషన్‌రావు కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన నిరంతర పోరాట ఫలితంగానే వందల కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో పటాన్‌చెరు ప్రాంతంలో నూతన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం సాధ్యమైందని తెలిపారు. పటాన్‌చెరు ప్రాంతంలోనే జన్మించిన డాక్టర్ అల్లాని కిషన్‌రావు పదవి, పేరు కోసం కాకుండా ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం నిజాయితీగా పోరాడిన మచ్చలేని నాయకుడని మురళీకృష్ణ పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి పేరును ఆస్పత్రికి పెట్టడం ద్వారా ఆయన సేవలకు తగిన గౌరవం లభించడమే కాకుండా, రాబోయేతరాలకు ప్రజల కోసం పోరాడితే మార్పు సాధ్యమనే సందేశం అందుతుందని అన్నారు. ఈ అంశంపైన పటాన్‌చెరు ప్రజల తరపున కల్వకుంట్ల కవిత సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు లేఖ రాయగా, తెలంగాణ జాగృతి నాయకులు కలెక్టర్‌ని కలిసి ఆ లేఖను స్వయంగా అందజేశామని తెలిపారు. దీనిపైన స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ ప్రతిపాదనను వైద్యవిధాన పరిషత్ కమిషనర్‌కు సిఫారసు చేస్తామని హామీ ఇచ్చారని మురళీకృష్ణ వెల్లడించారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు రాజేంద్ర ప్రసాద్ మిశ్రా, బస్తెపురం పోచయ్య, మేధావుల ఫోరం నాయకులు రెడ్డిబోయిన భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నూతన సర్పంచ్‌లకు ఎమ్మెల్యే సన్మానం



నూతన సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్, డిసెంబరు 19, ప్రభాతవార్త:
నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 166సర్పంచులను, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అందరినీ కలుపుకొని గ్రామ అభివృద్ధి చేయాలని సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, విజయంసాధించిన వార్డుసభ్యులు, ఉపసర్పంచ్‌లు కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నూతన సర్పంచ్‌లకు మాజీ ఎమ్మెల్యే సన్మానం..

తాజా సర్పంచ్‌లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, డిసెంబరు 19, ప్రభాతవార్త:
నారాయణఖేడ్ నియోజకవర్గంలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులను నారాయణఖేడ్ నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి శాలువాతో సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఉజలంపాడ్ పద్మ సంజీవరెడ్డి, నర్సాపూర్ హనుమంతు పోతన్‌పల్లి(ఆర్), శ్రీధర్‌రెడ్డి, సుత్య నాయక్‌తండ సువాలిబాయి, సంఘం ధర్మానాయక్, ముక్తాపూర్ సుభాష్, చంద్రబోస్ నాగన్‌పల్లి, గంగాధర్‌పాటిల్, సత్యగామా వెంకటేశం, హనుమంతరావుపేట్ రాజు, ఇంకేమురి నవిత, మాయికోడ్ కృష్ణా రానా పూర్, సంగారెడ్డి బోక్కాస్‌గామా పద్మినీబాయి, సంజీవనరావుపేట్ జ్యోతి, భూపాల్, అనంత్‌సాగర్ సిద్దు, పోచపూర్ మారుతి, ఇంద్రానగర్ సంగయ్య, అల్లికాన్‌పల్లి రోజాగోపాల్, పొమ్యనాయక్‌తాండ వెంకట్‌నాయక్, దేవునిపల్లి గోపాల్‌రెడ్డి, బంద్రంపల్లి గణపతి, పలువురు నూతనంగా గెలిచిన సర్పంచ్‌లను, ఉపసర్పంచ్‌లను, వార్డు సభ్యులను మాజీ ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

సిర్గాపూర్‌లో డయాగ్నస్టిక్ కేంద్రం ప్రారంభోత్సవం

సిర్గాపూర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో మండల పరిధిలోని సింగర్ బొగడ తండాకు చెందిన పవన్‌నాయక్ ఏర్పాటుచేసిన డయాగ్నస్టిక్ సెంటర్‌ను సిర్గాపూర్ నూతన సర్పంచ్ శ్రీనివాసరావుపాటిల్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బిక్షపతి యాదవ్, గ్రామ ప్రముఖులు కళ్యాణ్‌రావుఉ, సంజీవరావు, రామచందర్, యూత్ నాయకులు కిషోర్, నరసగౌడ్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి మాట ప్రకారం హెల్త్‌కార్డులు జనవరి ఫస్ట్ కల్లా జారీచేయాలి

-ఎస్టియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ డిమాండ్

మాట్లాడుతున్న ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రాథోడ్

నారాయణఖేడ్, డిసెంబరు 19, ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి మాట ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను జనవరి ఒకటికల్లా జారీచేయాలని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రాథోడ్ డిమాండ్‌చేశారు. అలాగే మేనిఫెస్టోలో పెట్టిన మాదిరిగా పెండింగ్ డిఏలను వెంటనే విడుదలచేయడంతోపాటు పిఆర్సీ అమలు చేయాలని, ముఖ్యంగా సిపిఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని తీసుకొని వచ్చి ఉద్యోగులలో భద్రత భావాన్ని కల్పించి వారితో విలువైన సేవలను పొందాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్. సంగారెడ్డి మండల అధ్యక్షులు అంజద్ అలీ, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శులు ఎన్కేశాలి, శివశంకరరాథోడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్ దితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటి హార్వెస్టింగ్ పిట్ ప్రారంభం

రామచంద్రాపురం, డిసెంబరు 19, ప్రభాతవార్త:
భారతీ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఐజి మాధవ నగర్ కాలనీలో శుక్రవారం వాటర్ ఎయిడ్ ఇండియా (జల్ సేవ చారిటబుల్ ఫౌండేషన్), హెచ్ఐజి సొసైటీ ఆధ్వర్యంలో వర్షపు నీరు హార్వెస్టింగ్ పిట్‌ను కార్పోరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి ప్రారంభించారు. సొసైటీ కార్యాలయానికి మరమ్మత్తులు చేయించి ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్, జీఎస్ చెన్నారెడ్డి, డైరెక్టర్లు రాజశ్రీ, వరలక్ష్మి, సాంబమూర్తి, మాజీ అధ్యక్షులు బీఎన్ రెడ్డి, ధరర్మ ప్రకాష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

రేపు పదవతరగతి విద్యార్థులకు ప్రతిభాపరీక్ష

ఉజ్వల కళాశాలలో ప్రతిభాపరీక్ష పోస్టర్ ప్రదర్శిస్తున్న దృశ్యం

సదాశివపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త:
సదాశివపేటలోని ఉజ్వల జూనియర్ కళాశాల యాజమాన్యం విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో డిసెంబరు 21న సదాశివపేటలోని ఉజ్వల జూనియర్ కళాశాల ఆవరణలో పదవతరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ కూచి శ్రీనివాస్ తెలిపారు. ఈపరీక్షకు పదవతరగతి విద్యార్థులు అందరూ హాజరు కావచ్చునన్నారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం అవుతున్న పదవతరగతి విద్యార్థుల్లో ఈ ప్రతిభాపరీక్ష ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు. మొదటి 25 ర్యాంకర్లకు ఉజ్వల జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యను ఉచితంగా అందిస్తామని, 26 ర్యాంకర్ల నుండి 50 ర్యాంకర్ల వరకు వచ్చిన విద్యార్థులకు కాలేజీ ఫీజులో 50శాతం డిస్కౌంట్ ఉంటుందని, 51 నుండి 100 ర్యాంకులోపు వచ్చిన విద్యార్థు లకు కాలేజీ ఫీజులో 25శాతం డిస్కౌంట్ ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి సదాశివపేట పట్టణం, చుట్టుపక్కల మండలంలోని పదవతరగతి విద్యార్థులు అందరూ ఈ ప్రతిభాపరీక్షకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఆటలతోనే ఆరోగ్యవంతమైన భవిష్యత్తు

-మండల విద్యాధికారి శంకర్



విద్యార్థుల పాఠ్యాంశాలు పరీక్షిస్తున్న ఎంఈఓ

సదాశివపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త:
సదాశివపేట మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల ముభారక్‌పూర్(ఏ), ప్రాథమిక పాఠశాల మార్కండేయనగర్‌ను శుక్రవారం ఎంఈఓ శంకర్ సందర్శించారు. ముభారక్‌పూర్(ఏ) పాఠశాలలో తరగతుల వారీగా గణితం, ఇంగ్లీష్, తెలుగు విషయాలను పరిశీలించారు. ఈ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఊగే ఉయ్యాల, జారుడు బండను ప్రారంభించడం జరిగింది. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతోపాటు, ఆటలు ముఖ్యం అన్నారు. విద్యార్థులకు ఆటలు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఎంతో కీలకపాత్ర పోషిస్తాయని, ఆరోగ్యం మెరుగుపడుతుందని, జట్టు ఆటల వల్ల సహకారం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని, క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. పాఠశాల ఆవరణలో ఊగే ఉయ్యాల, జారుడుబండను ఏర్పాటుచేయడం చాలా సంతోషమని ప్రతిరోజు సమయానుసారం విద్యార్థులకు కొంత సమయాన్ని ఆటలకు కేటాయించాలని తెలిపారు. మార్కండేయనగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతిగదిలో విద్యార్థులను విషయాల వారీగా పరిశీలించడం జరిగిందని, విద్యార్థులు ఎక్కువమంది పాఠశాలకు వచ్చేవిధంగా చూడాలని హెచ్.ఎం.కు సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు దయానంద్, పుష్పలత, ఉపాధ్యాయులు కిష్టయ్య, మల్లికార్జున్, బ్రహ్మంచారి, సిఆర్పి రాజేశ్వర్, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్-పాలిటెక్నిక్ క్రీడా పోటీలు

కంది, డిసెంబరు 19, ప్రభాతవార్త:
మండల కేంద్రమైన కందిలోని వ్యవసాయ ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగిన అంతర్-పాలిటెక్నిక్ క్రీడా-సాంస్కృతిక-సాహిత్య పోటీలు శుక్రవారంతో ఘనంగా ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఏఈఎన్‌టి, పిజెటిఎయు డీన్ డాక్టర్ కెవి.రమణారావు, ముఖ్యఅతిథిగా డాక్టర్ వేణుగోపాలు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయం నుంచి ఎంపికైన విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని క్రమశిక్షణతో సేవలు అందించారని కొనియాడారు. గెలుపు, ఓటమి సహజమని, గెలుపు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని, ఓటమి భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే పాఠాలు నేర్పుతుందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. క్లబ్ కార్యకలాపాలలో నిబద్ధతతో పాల్గొనడంద్వారా నాయకత్వలక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడతాయని గుర్తుచేశారు. ఉత్తమప్రతిభ చాటిన విద్యార్థులకు లక్ష, 75వేలు, 50వేల రూపాయల నగదు బహుమతులు అందించనున్నట్లు ప్రకటించారు.

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సీ ప్రకటించాలి

-టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు

మహాసభలో మాట్లాడుతున్న బి.సాయిలు

పుల్‌కల్, డిసెంబరు 19, ప్రభాతవార్త:
రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సీ ప్రకటించడంతోపాటు ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.సాయిలు డిమాండ్‌చేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ప్రదేశం మండల మహాసభ స్థానిక రెసిడెన్షియల్ పాఠశాలలో మండల అధ్యక్షులు బి.అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే పిఆర్సీ ప్రకటించాలన్నారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ 20-20ని రద్దుచేయాలని, సిపిఎస్ విధానం రద్దుచేసి ఓపిఎస్ పథకాన్ని పునరుద్ధరించాలని, టెట్ రద్దుచేయాలన్నారు. జనవరి 29న చలో ఢిల్లీ కార్యక్రమంచేసేందుకు ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం.దేవేందర్, నాయకులు సుదర్శన్, నరసింహ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

నదీ వారసత్వాన్ని అధ్యయనం చేద్దాం

-మూసీనది, హైదరాబాదు పరిణామ క్రమంపై గీతంలో ప్రదర్శన

గీతంలో చిత్ర ప్రదర్శన తిలకిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, డిసెంబరు 19, ప్రభాతవార్త:
హైదరాబాదు నదీ వారసత్వాన్ని విమర్శనాత్మకంగా అధ్యయనం చేయడం కోసం మూసీనది, హైదరాబాదు పరిణామంపై శుక్రవారం హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. దక్కన్ ఆర్కైవ్స్ సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్(జిఎస్ హెచ్ఎస్) దీనిని నిర్వహించింది. చారిత్రక పత్రాలు, ఛాయాచిత్రాలు, మ్యాపులు, దృష్టాంతాలతో సహా అరుదైన ఆర్కైవల్ మెటీరియళ్లను ఆలోచనాత్మకంగా సేకరించి, ప్రదర్శించారు. ఈప్రదర్శన సందర్శకులకు మూసీనదితో హైదరాబాదు దీర్ఘకాలిక, సంక్లిష్ట సంబంధపు ఆకర్షణీయమైన కథనాన్ని అందించాయి.

విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలి

-విద్యార్థులతో ఎంఈఓ శ్రీనివాస్ నాగారం

విద్యార్థులకు సూచనలు చేస్తున్న ఎంఈఓ నాగారం శ్రీనివాస్

సిర్గాపూర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:
విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతంగా ఎదగాలని మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని పిఎంశ్రీ జడ్పిహెచ్ఎస్‌లో విద్యార్థులకు రక్షణ, భద్రత అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అదికారులు ఎన్.విఠల్, జె.ప్రకాశ్, నషా ముక్త్ భారత్ అభియాన్ కో-ఆర్డినేటర్ ఉమేరా, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు నాగభూషణం, వరప్రకాశ్, మధుకర్, రవీందర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

బడుగుల లీడర్ కొర్వి కృష్ణస్వామి

-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధుముదిరాజ్

కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నీలం మధు

పటాన్‌చెరు, డిసెంబరు 19, ప్రభాతవార్త:
కొరవి కృష్ణస్వామిముదిరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుల